తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
05 నవంబర్ 2025
సంపుటి 78
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 30 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతుంది – రేవంత్ రెడ్డి

- నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే 4 వేల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని హామీ
- గతంలో పీజేఆర్ చనిపోయినప్పుడు కేసీఆర్ అభ్యర్థిని నిలబెట్టారన్న రేవంత్ రెడ్డి
- తనను గెంటేశారని కవిత రాష్ట్రమంతా తిరిగి గోడు చెప్పుకుంటోందన్న ముఖ్యమంత్రి



తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ 30 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించబోతోందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎస్పీఆర్ హిల్స్ నుండి హబీబ్ ఫాతిమా నగర్ వరకు జరిగిన రోడ్డు షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే 4 వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మాగంటి గోపీనాథ్ మరణించారని, ఆయన భార్యను ఇప్పుడు బరిలోకి దింపి గెలిపించాలని బీఆర్ఎస్ కోరుతోందని, అయితే గతంలో పీజేఆర్ మరణించినప్పుడు జరిగిన ఉప ఎన్నికల్లో కేసీఆర్ పోటీకి నిలబెట్టారని గుర్తు చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మరణిస్తే వచ్చే ప్రతి ఉప ఎన్నికలోనూ కేసీఆర్ అభ్యర్థిని నిలబెట్టారని విమర్శించారు. కేటీఆర్‌కు ఇన్ని వేల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయని ఆయన ప్రశ్నించారు. సొంత ఇంటి నుంచి తనను గెంటేశారని కవిత రాష్ట్రమంతా తిరుగుతూ తన గోడు వెళ్లబోసుకుంటున్నారని ముఖ్యమంత్రి అన్నారు. సొంత చెల్లికి న్యాయం చేయలేని కేటీఆర్ ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ...

2

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం...

### ఏపీ మాజీ మంత్రి తమ్ముడిని గన్‌తో బెదిరించిన తెలంగాణ మాజీ ఎమ్మెల్యే తనయుడు!

- కేఈ కృష్ణమూర్తి సోదరుడు కేఈ ప్రభాకర్, నందీశ్వర్ గౌడ్ కుటుంబాల మధ్య గొడవ
- కేఈ ప్రభాకర్ కుమార్తెకు నందీశ్వర్ గౌడ్ కుమారుడితో 14 ఏళ్ల క్రితం పెళ్లి
- విభేదాలు రావడంతో వేర్వేరుగా ఉంటున్న భార్యాభర్తలు
- ఒక ఫ్లాట్ విషయంలో ప్రభాకర్, అల్లుడు అభిషేక్ గౌడ్ మధ్య గొడవ



తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : హైదరాబాద్ నగరంలోని మణికొండ పంచవటి కాలనీలో కాల్పుల కలకలం రేగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి సోదరుడు కేఈ ప్రభాకర్, పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ కుటుంబాల మధ్య ఈ వివాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. కేఈ ప్రభాకర్ కుమార్తెకు, నందీశ్వర్ గౌడ్ పెద్ద కుమారుడు అభిషేక్ గౌడ్‌కు వివాహం జరిగింది. కొంతకాలంగా దంపతుల మధ్య విభేదాలు కొనసాగుతుండటంతో విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో తన కుమార్తెకు కట్నంగా ఇచ్చిన ఫ్లాట్‌ను ఖాళీ చేయాలని ....

2

## నవంబర్ 6 నుంచి ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను విచారించనున్న స్పీకర్

**నవంబర్ 6, 7, 12 మరియు 13 తేదీల్లో విచారణ**

**ఇరువైపుల వాదనలు విననున్న స్పీకర్**

**ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విచారణ**



తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : బీఆర్ఎస్ దాఖలు చేసిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ నెల 6వ తేదీ నుంచి రెండో దశ విచారణను నిర్వహించనున్నారు. రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ కింద నవంబర్ 6, 7, 12 మరియు 13 తేదీల్లో విచారణ చేపట్టనున్నారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరుతోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్ (జగిత్యాల), పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకట్రావు (భద్రాచలం), అరెకపూడి గాంధీ (శేరిలింగంపల్లి)లను అనర్హులుగా ప్రకటించాలన్న పిటిషన్లపై విచారణ జరగనుంది.

మిగతా 2 లో..

## నక్సల్స్ కు మరో ఎదురుదెబ్బ

### ఆయుధ కర్మాగారాన్ని ధ్వంసం చేసిన డీఆర్‌జీ బలగాలు



- ఛత్తీస్‌గఢ్ సుక్మా అడవుల్లో మావోయిస్టుల స్థావరం గుర్తింపు
- రహస్య ఆయుధ ఫ్యాక్టరీపై డీఆర్‌జీ బలగాల మెరుపుదాడి
- భారీగా తుపాకులు, పేలుడు పదార్థాలు, యంత్రాలు స్వాధీనం
- లొంగిపోయిన నక్సలైట్ల సమాచారంతోనే ఈ దాడి
- ఈ ఏడాదే 249 మంది మావోయిస్టులు హతం : ఎస్పీ కిరణ్ చవాన్
- మృతుల్లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు కూడా

తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టులకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లాలోని దట్టమైన అడవుల్లో రహస్యంగా నడుపుతున్న ఆయుధాల తయారీ కర్మాగారాన్ని డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) బలగాలు గుర్తించి ధ్వంసం చేశాయి. ఈ మెరుపుదాడిలో భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలు, యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. కోయిమెంట-ఎరపల్లి ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై అందిన పక్కా సమాచారంతో ఈ ఆపరేషన్ నిర్వహించారు. కొన్ని నెలలుగా మావోయిస్టులు ఈ ఫ్యాక్టరీని అత్యంత రహస్యంగా నిర్వహిస్తున్నారు. సోలార్ ప్యానెళ్ల సహాయంతో నడిచే ఈ వర్క్‌షాప్‌లో ఆయుధాలను తయారు చేస్తున్నట్లు బలగాలు గుర్తించాయి. దాడి సమయంలో సగం తయారైన 17 నాటు తుపాకులు, బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్లు, పెద్ద మొత్తంలో ఉక్కు రాడ్లు, ట్రిగ్గర్ మెకానిజమ్స్, లేత్ మెషీన్లు, వెల్డింగ్ కిట్లు, డ్రిల్లింగ్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు మందుపాతరల తయారీకి సిద్ధంగా ఉంచిన జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, సర్క్యూట్ బోర్డులను కూడా సీజ్ చేశారు. ఈ ఆపరేషన్ వివరాలను సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ మీడియాకు వెల్లడించారు. కొద్ది వారాల క్రితం లొంగిపోయిన మావోయిస్టులు ఇచ్చిన కచ్చితమైన సమాచారంతోనే ఈ స్థావరాన్ని గుర్తించగలిగామని తెలిపారు. ఆ స్థావరంలో ఆర్మీ రైఫిళ్లతో సరితూగే ఆయుధాలను తయారు చేసేందుకు సంబంధించిన బ్లూప్రింట్లను కూడా కనుగొన్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటివరకు 249 మంది నక్సలైట్లను మట్టుబెట్టినట్లు ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు వంటి అగ్రనేతలు కూడా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. "వరుస ఎదురుదెబ్బలతో బలహీనపడిన మావోయిస్టులు, ఈ ఫ్యాక్టరీ ద్వారా మళ్లీ పుంజుకోవాలని చూశారు. కానీ మేం వారి ప్రయత్నాన్ని సమాధి చేశాం" అని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ అనంతరం స్థావరంలోని పేలుడు పదార్థాలను సురక్షితంగా నిర్వీర్యం చేసి, మొత్తం ఫ్యాక్టరీని దగ్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న భద్రతా సిబ్బంది సురక్షితంగా తమ శిబిరానికి చేరుకున్నారు.

## మరో బస్సు ప్రమాదం..

### వికారాబాద్‌లో సిమెంట్ లారీని ఢీకొట్టిన కర్ణాటక బస్సు



తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : తెలుగు రాష్ట్రాల్లో వరుసగా జరుగుతున్న బస్సు ప్రమాదాలు ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. నిత్యం ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదం జరుగుతుండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. కర్నూలు, చేవెళ్ల బస్సు ప్రమాదాలు ఘటనలు మరవకముందే తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్ జిల్లాలో మరో బస్సు ప్రమాదం సంభవించింది. వికారాబాద్ జిల్లాలోని తాండూరు వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. కర్ణాటకలోని కలబురిగి నుంచి తాండూరు వైపు వెళుతున్న కర్ణాటక ఆర్టీసీ బస్సు, ఎదురుగా వస్తున్న సిమెంట్ లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒక ప్రయాణికుడికి తలకు గాయమైంది. బస్సు డ్రైవర్, కండక్టర్‌లకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని, వాహనాలను తొలగించి ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు... ఆరుగురి మృతి!


- ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో ఘోర రైలు ప్రమాదం
- ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొన్న ప్యాసింజర్ రైలు
- గూడ్స్ రైలుపైకి ఎక్కిన ప్యాసింజర్ రైలు కోచ్
- ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు



తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో నేడు ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. జైరామ్‌నగర్ స్టేషన్ సమీపంలో ఒక ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కనీసం ఆరుగురు మరణించినట్లు భావిస్తున్నారు. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, కోర్బా ప్యాసింజర్ రైలు, ఆగి ఉన్న ఒక గూడ్స్ రైలును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ప్యాసింజర్ రైలు మొదటి బోగీ.. గూడ్స్ రైలు పైకి ఎక్కింది. ప్రమాద స్థలం నుంచి వచ్చిన వీడియోలలో ఈ దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఆరుగురు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. నష్టం అంచనా వేయడంతో పాటు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చేవెళ్ల బస్సు ప్రమాదం..

### సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్



తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం స్పందించింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ గేటు వద్ద కంకర లోడుతో వస్తున్న టిప్పర్... బస్సును ఢీకొనడంతో 19 మంది దుర్మరణం చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, డిసెంబర్ 15వ తేదీలోపు సమగ్ర నివేదికను అందజేయాలని ఆదేశించింది. ఈ మేరకు రవాణా శాఖ, హోంశాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీలను సైతం నివేదిక పంపాలని ఆదేశించింది. ప్రమాద సమయంలో ట్రక్కులోని కంకర బస్సులోని ప్రయాణికులపై పడటంతో ఊపిరాడక వారు మృతి చెందారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ 30 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతుంది – రేవంత్ రెడ్డి

మొదటిపేజి తరువాయి..
హయాంలో ఒక్కరికైనా రేషన్ కార్డు ఇచ్చారా అని నిలదీశారు. తాము అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 14,159 రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ గెలిస్తే ప్రస్తుతం అందుతున్న పథకాలు కూడా ఆగిపోతాయని హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధం అని ఆరోపించారు. కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో కేసీఆర్, కేటీఆర్‌లను జైలుకు పంపిస్తామని చెప్పారని, సీబీఐకి అప్పగించి మూడు నెలలైనా కేసు నమోదు చేయలేదని విమర్శించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి కోరితే స్పందన లేదని అన్నారు.




# నవంబర్ 6 నుంచి ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను విచారించనున్న స్పీకర్


మొదటిపేజి తరువాయి..
స్పీకర్ ఇరువైపుల వాదనలు వింటారు. తొలుత పిటిషనర్లు, ఆ తర్వాత ప్రతివాదులను క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. రోజుకు ఇద్దరు చొప్పున విచారణ జరగనుంది. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కెమెరాల సమక్షంలో విచారణ కొనసాగుతుంది. మొదటి దఫా విచారణ సెప్టెంబర్ 29, అక్టోబర్ 1, అక్టోబర్ 24 తేదీల్లో జరిగింది. ప్రకాశ గౌడ్, కాలే యాదయ్య, గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలను విచారించారు. తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో అనర్హత పిటిషన్లను విచారించడం ఇదే మొదటిసారి.

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం.. ఏపీ మాజీ మంత్రి తమ్ముడిని గన్‌తో బెదిరించిన తెలంగాణ మాజీ ఎమ్మెల్యే తనయుడు!

మొదటిపేజి తరువాయి..
అల్లుడు అభిషేక్ గౌడ్‌పై కేఈ ప్రభాకర్ ఒత్తిడి తెచ్చారు. ఆ సమయంలో అభిషేక్ గౌడ్ తన వద్ద ఉన్న తుపాకీతో ప్రభాకర్‌ను బెదిరించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం.

గత కొంతకాలంగా వీరి మధ్య వివాదాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. తనను అభిషేక్ గౌడ్ బెదిరిస్తున్నాడని అక్టోబర్ 25నే రాయదుర్గం పోలీసులకు కేఈ ప్రభాకర్ ఫిర్యాదు చేశారు. దీంతో అభిషేక్ గౌడ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు అతడి కోసం గాలిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా కాల్పులు చోటు చేసుకోవడం గమనార్హం.

ఈ ఘటనపై రాయదుర్గం ఎస్‌హెచ్‌ఓ మాట్లాడుతూ, ఏపీకి చెందిన నాయకుడి కుమార్తె, తెలంగాణకు చెందిన నాయకుడి కుమారుడి మధ్య వివాదం తలెత్తిందని, వారికి 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, వ్యక్తిగత కారణాల వల్ల ఒక సంవత్సరం నుంచి వేర్వేరుగా జీవిస్తున్నారని తెలిపారు. గత నెల 25న పంచవటి కాలనీలోని ఆస్తి విషయంలో ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు.



# చేవెళ్ల బస్సు ప్రమాదం... బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు



తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బస్సు ప్రమాదంపై బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఈ దుర్ఘటనకు రియల్ ఎస్టేట్ ప్రధాన కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రమాదానికి పరోక్షంగా చాలామంది కారకులని ఆయన పేర్కొన్నారు. 2016లో బీజాపూర్ జాతీయ రహదారిని ప్రకటించినప్పటికీ, రియల్ ఎస్టేట్ ప్రయోజనాల కోసం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం భూసేకరణ చేయకుండా వదిలేసిందని ఆయన ఆరోపించారు. నాడు బీఆర్ఎస్ లో ఉండి, నేడు కాంగ్రెస్ లో కొనసాగుతున్న గడ్డం రంజిత్ రెడ్డి కంపెనీల కోసం చేవెళ్ల రహదారి అలైన్‌మెంట్‌ను మార్చారని ఆయన ఆరోపించారు. భూసేకరణ చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన అన్నారు. బస్సు ప్రమాదానికి వంద శాతం గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే బాధ్యత అని ఆయన ఆరోపించారు. నాయకుల రియల్ ఎస్టేట్ దాహానికి ప్రజలు బలి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# మెట్రో రైలు నుంచి వృద్ధుడిని తోసేసిన యువకుల అరెస్టు

తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : హైదరాబాద్ మెట్రో రైలు నుంచి వృద్ధుడిని తోసివేసిన యువకులను సైఫాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం, ఒక వృద్ధుడు గత నెల 21న అమీర్‌పేటలో మెట్రో రైలు ఎక్కాడు. సీనియర్ సిటిజన్ సీటులో కూర్చున్న యువకులను ఖాళీ చేయమని కోరాడు. దీనితో ఆగ్రహానికి గురైన యువకులు ఆ వృద్ధుడిని అసభ్య పదజాలంతో దూషించి, అతడిపై దాడికి దిగారు. లక్డీకాపూల్ మెట్రో స్టేషన్ రాగానే వారు ఆ వృద్ధుడిని రైలు నుంచి తోసివేశారు. గాయపడిన బాధితుడు ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు, నిజాంపేటకు చెందిన సివ్వాల సునీల్, అశోక్‌లతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురంకు చెందిన రాజేశ్‌లను అరెస్టు చేశారు.



# తెలంగాణకు మూడు రోజుల వర్ష సూచన



తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వర్ష సూచన అందించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు కూడా వీస్తాయని హెచ్చరించింది. వాతావరణ శాఖ వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ తీరానికి ఆనుకొని మధ్య బంగాళాఖాతంలో సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఒక ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీనికి తోడు ఉత్తర తమిళనాడు తీర ప్రాంతంలో 5.8 కిలోమీటర్ల ఎత్తులో మరో ఆవర్తనం ఏర్పడింది. ఈ రెండింటి ప్రభావంతో తెలంగాణలో వాతావరణం మారిందని, వర్షాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని అధికారులు వివరించారు. ముఖ్యంగా మంగళవారం రాష్ట్రంలోని నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడవచ్చని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున, ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఇక బుధ, గురువారాల్లో సైతం రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా, గడిచిన 24 గంటల్లో జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మెదక్, వికారాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, కొత్తగూడెం తదితర జిల్లాల్లో ఇప్పటికే తేలికపాటి వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ వెల్లడించింది.

# హైదరాబాద్‌లో రియల్టర్ కిడ్నాప్ కేసు... మాజీ భార్య సహా 10 మంది అరెస్టు

- **హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో రియాల్టర్ మంత్రి శ్యామ్ కిడ్నాప్**
- **రూ. 20 కోట్ల విలువైన ఆస్తిని విక్రయించడంతో కిడ్నాప్‌కు ప్లాన్ చేసిన మాజీ భార్య**
- **కిడ్నాప్ అయ్యాక చాకచక్యంగా స్నేహితుడికి ఫోన్ చేసిన మంత్రి శ్యామ్**
- **వెంటనే స్పందించి శ్యామ్‌ను కాపాడిన పోలీసులు**



తరంగాలు, డెస్క్, నవంబర్ 05 : భర్తను కిడ్నాప్ చేసిన కేసులో ఒక మహిళతో పాటు మరో తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలిని మాధవీలతగా పోలీసులు తెలిపారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో ఇటీవల రియల్టర్ శ్యామ్ కిడ్నాప్ కలకలం రేపింది. అక్టోబర్ 29న అంబర్‌పేట డీడీ కాలనీలో ఈ ఘటన జరిగింది. తన భర్త శ్యామ్ రూ. 20 కోట్ల విలువైన ఆస్తిని విక్రయించడంతో ఆగ్రహించిన మాజీ భార్య మాధవీలత కిడ్నాప్‌నకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మంత్రి శ్యామ్ అమెరికాలో నివసిస్తున్న సమయంలో మాధవీలతను వివాహం చేసుకున్నాడు. విభేదాలు రావడంతో మూడేళ్లకే విడాకులు తీసుకున్నారు. శ్యామ్ తన పేరును అలీగా మార్చుకుని ఫాతిమా అనే మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. తన తండ్రి నుంచి వచ్చిన రూ. 20 కోట్ల విలువైన ఆస్తిని శ్యామ్ విక్రయించాడు. ఇది మాధవీలతకు ఆగ్రహం కలిగించింది. దీంతో తన స్నేహితుడు సాయి సహాయంతో మాధవీలత మాజీ భర్త కిడ్నాప్‌కు పథకం రచించింది. మొత్తం 14 మంది సభ్యులతో కిడ్నాప్ ముఠా ఏర్పాటైంది. మాధవీలత సూచనలతో అక్టోబర్ 29న డీడీ కాలనీలో ఉంటున్న శ్యామ్ ఇంటికి వెళ్లి కిడ్నాప్ చేశారు. కిరాయికి తీసుకున్న రెండు కార్లలో శ్యాంను చెర్లపల్లి ప్రాంతానికి తీసుకు వెళ్లి, రూ. 1.5 కోట్లు డిమాండ్ చేశారు. శ్యాం తెలివిగా వ్యవహరించి తన స్నేహితుడికి ఫోన్ చేసి సహాయం కోరాడు. ఆ స్నేహితుడు పోలీసులకు సమాచారం అందించడంతో, వేగంగా స్పందించిన పోలీసులు ఆపరేషన్‌ను విజయవంతంగా చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు జరిపి 10 మంది నిందితులను అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి మూడు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, ఎనిమిది మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం గాలిస్తున్నారు.

# పిడుగుపాటుకు మూడు ఆవులు మృతి

## - ప్రభుత్వం ఆదుకోవాలి అంటున్న రైతన్న



కల్వకుర్తి. నవంబర్ 4 తరంగాలు ప్రతినిధి : వెల్దండ మండల పరిధిలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి తిమ్మినోని పల్లి గ్రామానికి చెందిన గుమ్మ కొండ లింగమయ్య కు చెందిన మూడు పాడి ఆవులు పిడుగు పాటు గురై మృతి సంఘటన చోటుచేసుకుంది. సోమవారం రాత్రి తన పశువుల షెడ్డులో ఆవులను కట్టేసి ఇంటికి వచ్చిన రైతు లింగమయ్యమంగళవారంతెల్లవారుజాము న ఆవులకు పాలు పితకడానికి వెళ్లి చూడగా మూడు ఆవులు విగతజీవిగా పడి ఉండటం చూసి రైతు కన్నీరు మునీరుతో బోరున విలపించాడు. సుమారు రూపాయలు 2 లక్షల పైగా విలువ చేసే మూడు పాడి ఆవులు మృతి చెందడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని లింగమయ్య కోరాడు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## - దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్ చేయాలి

❖ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య



జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 04, (తరంగాలు) : మొంథా తుఫానుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని తాసిల్దార్ రాజేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు.మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్. పంట నష్టపోయిన రైతులను జిల్లా వ్యవసాయ అధికారులు వచ్చి, పంట నష్టాన్ని పరిశీలించి వివిధ రకాల ఆంక్షలు పెట్టి నష్టపరిహారం అందకుండా చేస్తున్నారని మండిపడ్డారు. పంటవ నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట నష్టం పై సమగ్ర విచారణ చేపట్టి రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. వాగులు వంకలు, దగ్గర పంట నష్టపోయిన రైతులను మాత్రమే చూడడం జరుగుతుంది. అలాకాకుండా పంట నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పత్తి పంట నష్టపోయిన రైతుకు ఎకరానికి 60 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, పంట నష్ట వివరాలను ప్రభుత్వానికి పంపించి రైతులకు నష్టపరిహారం అందించేలా చూడాలని కోరారు. అలాగే మండలంలో తుఫానుతో రోడ్లు కోతలకు గురైంది వెంటనే వాటిని మరమత చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కమిటీ సభ్యులు నక్క యాకయ్య, ముక్కెర రాజు, నల్ల తీగల శ్రీను, నాయకులు పెద్ద రాములు, మూడుకే కొమురయ్య, ఎండి శంషుద్దీన్, పులిగిల్ల నాగరాజు, అన్నపు ప్రభాకర్, కొంతం రఘుపతి, సుధాకర్, భాష, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి




కల్వకుర్తి, నవంబర్ 4, తరంగాలు ప్రతినిధి : కల్వకుర్తి పట్టణంలో డిగ్రీ కాలేజీలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏ.ఐ.డి.ఎస్.ఓ. ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి లోని డిగ్రీ విద్యార్థులతో నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలోఏ.ఐ.డి.ఎస్.ఓ రాష్ట్ర నాయకులు నితీష్ మాట్లాడుతూ గత నాగేళ్లుగా విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతూ కోర్స్ పూర్తయినప్పటికీ సర్టిఫికెట్స్ రాక పై చదువులకు, ఉద్యోగాలకు దూరం అవుతున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడాన్ని తీవ్రంగా ఖండించారు.తక్షణమే ప్రభుత్వం నిధులను విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తం విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర సభ్యులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జాబ్ మేళ

## - జిల్లా ఉపాధి అధికారి టి.రజిత



మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్ 04, తరంగాలు : మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ , మహబూబాబాద్ లో ఖాళీగా ఉన్న డెవలప్మెంట్ మేనేజర్, టీం లీడర్, లైఫ్ మిత్ర పోస్టుల భర్తీకి అర్హత కల్గిన స్త్రీ/పురుష అభ్యర్దులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది: 06.11. 2025 న జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ నియామకాలు పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ విధానంలో ఉండునని, హౌస్ వైఫ్స్, రిటైర్డ్ ఎంప్లాయిస్, నిరుద్యోగులు మరియు ఫ్రెషర్స్ ఎవరైనా ఈ జాబ్ మేళా కు హాజరవవచ్చునని, అభ్యర్థులు 25 నుండి 60 సంవత్సరాల లోపు వయసు కలిగి ఎస్.ఎస్.సి ఇంటర్ ఆ పైన చదువులు కలిగిన వారు మహబూబాబాద్ జిల్లా పరిధిలో పనిచేయుటకు అవకాశం కల్పించబడునని తెలిపారు.అర్హత, ఆసక్తి కల్గిన అభ్యర్ధులు తేది: 06.11 .2025 న ఉదయం 10.30 గం. ల నుండి మద్యాహ్నం 2.00 గం.ల వరకు కురవి రోడ్ లో గల సమీకృత జిల్లాకార్యాలయాల సముదాయం(నూతన కలెక్టరేట్) లోని రెండవ అంతస్తు, రూమ్ నెంబర్ 25, జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని జిల్లా ఉపాధి అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు మదార్, ఫోన్ నెం. 9866575716 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చునని తెలిపారు.

# అకాల వర్షం.. అన్నదాత ఆగమాగం..!

- కేసముద్రం మార్కెట్ లో ఒక్కసారిగా కురిసిన వర్షంతో కొట్టుకుపోయిన మొక్కజొన్న.. బోరుమన్న రైతన్న
- వ్యవసాయ మార్కెట్లో తడిసిన ధాన్యం...
- కన్నీటి పర్యమైన రైతన్నలు..







కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్ 04, తరంగాలు : తేమ శాతం లేదనీ రిజెక్ట్ చేసిన మొక్కజొన్నలను మార్కెట్ లో అరబోసుకోగా ఒక్కసారిగా కురిసిన అకాల వర్షంతో కొట్టుకుపోగా రైతన్నలు బోరుమంటూ వాపోయిన సంఘటన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలాఉన్నాయి. కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి రైతులు వ్యవసాయ మార్కెట్ కు తీసుకువచ్చిన ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో అన్నదాతలు అయ్యో రామచంద్ర అంటూ ఆరుకాలం కష్టపడి పండించిన పంట చేతికందిన సమయానికి నీటిపాలైందని కన్నీటి పర్యంతమైనారు. మార్కెట్లోని రైతుల ధాన్యానికి సరిపడా తార్పానాలులేవా ..?ఉంటే అసలు ఎన్ని ఉన్నాయి? ధాన్యం తడిసి ముద్ద అవుతుంటే మార్కెట్ కు సంబంధించిన అధికారులు తార్పానాలు రైతులకు సమకూర్చక పోవడంలో అర్థమేంటి.. అకాల వర్షంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ లోని రైతులకు అధికారులు భరోసా కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని రైతన్నలు వేడుకుంటున్నారు. ఆరు కాలం కష్టపడి పండించిన పంట మార్కెట్కు తీసుకువస్తే అకాల వర్షంతో ధాన్యం తడిసి ముద్దయిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ




కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, నవంబర్ 04, తరంగాలు : జనవిజ్ఞాన వేదిక కేసముద్రం మండల శాఖ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు-2025 లో భాగంగా టాలెంట్ టెస్ట్ యొక్క పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం జెడ్. పి. హెచ్. ఎస్ కల్వల లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు, చిర్రా యాకాంతం గౌడ్ , ప్రధాన కార్యదర్శి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ హాజరై పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంను ఉద్దేశించి బండారు నరేందర్, మాట్లాడుతూ, విద్యార్థుల లో సైన్స్ పట్ల అవగాహన,శాస్త్రీయ దృక్పథం పెంపొందించటానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ ను ప్రతీ సంవత్సరము జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తూ ఉంటుంది.దీనిలో సెన్స్, మ్యాథ్స్, సంబంధిత సబ్జెక్టు ప్రశ్నలు వుంటాయి.8,9,10వ తరగతి వారికి పాఠశాల స్థాయిలో పరీక్ష వుంటుంది.దానిలో భాగంగానే నవంబర్ 7న పాఠశాల స్థాయిలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ ను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. దీనికి ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాల ల యాజమాన్యాలు సహకరించాలని అన్నారు.అధ్యక్షులు చిర్రా యాకాంతం గౌడ్, విద్యార్థుల లో శాస్త్రీయ వైఖరులను పెంపొందించడానికి, సమాజంలో మూఢనమ్మకాలు ప్రాలద్రోలడానికి జన విజ్ఞాన వేదిక చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు.ఈ నెల 7వ తేదీన పాఠశాల స్థాయిలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ కు విద్యార్థులను సిద్ధం చేయాలని సబ్జెక్టు సంబంధిత ఉపాధ్యాయులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో చెకుముకి టెస్ట్ జిల్లా కన్వీనర్ సురేష్,మండల గౌరవ అధ్యక్షులు గనె యాదగిరి, ఉపాధ్యక్షులు చందర్ , మండలశాఖ కోశాధికారి మోహనకృష్ణ ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సదానందం, రాజేంద్రాచారీ, రాములు, నాగేందర్, అలీ, జె.వి.వి. సమతా కన్వీనర్ గనె పావన, పార్వతి, రాధ మేడం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు

జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 04, (తరంగాలు): శివ-కేశవులకు ప్రీతికరంగా భావించే కార్తీకమాసం లో ఆర్యవైశ్య మహిళలు మంగళవారం వన భోజన కార్యక్రమాలను నిర్వహించారు. కార్తీకమాసం ముందురోజు మహిళలు మంగళహారతులతో రామాలయం వద్ద గల ఉసిరిచెట్టు వద్ద దీపారాధన చేసి పూజలు జరిపారు. ఉసిరి చెట్టును ఈ మాసంలో పూజించడం, అదే విధంగా దీపదానం చేయడం వలన మహా పుణ్యఫలితాలు వస్తాయని మహిళలు పేర్కొన్నారు. అనంతరం ఉసిరి చెట్టు కింద



సహపంక్తి భోజనాలు చేసారు. ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంచూరి కమల, దాంశెట్టి శ్రావ్య, దొడ్డ ఉమ, రేవతి, సమత, సుమ, ధనలక్ష్మి, స్వాతి, ఉమా, ప్రావిణ్య, మాధవి శిరీష, వైశాలి, విజయలక్ష్మి, మాధురి,



పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

## - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్

కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్. 04, తరంగాలు : కురిసిన వర్షానికి మార్కెట్లో పోసిన రైతు పంటలు తడిసి పోయింది. అంతకుముందే పరిశీలనకు వచ్చినటువంటి సివిల్ సప్లై వారు రైతుల పంటలు కొనుగోలు చేయక పోవడంతో ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న తడిసి రైతు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బృందం మార్కెట్లో పరిశీలన చేసి తడిసినటువంటి సరుకుల్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే 2025లో రైతు పంట ప్రారంభం నుండి నేటి వరకు అనేక



ఖర్చులు పెట్టి పంటలు పండించినప్పటికీ సరైనటువంటి దిగుబడి రాక ప్రారంభంలో యూరియా కోసం ఇతరత్రా ఎరువుల కోసం రైతు పాడుగాపులు వ్రాసిన దొరకనటువంటి స్థితిలో పండించిన ఆ కొంత పంటను పంటచేళ్లలో కోతులు భారీ నుండి సైతం రక్షించుకొని మార్కెటకుని వస్తే తీరా పంట చేతికి వచ్చే సమయానికి వర్షాలు పడటం పడి మార్కోట్లో కూడా రైతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి నటువంటి పరిస్థితి ఏర్పడుతుంది ఇలాంటి సమయంలో రైతుకు ఎలాంటి లాభం లేనటువంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా రైతు పండించిన పంటలన్నీ ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు బట్టు నాగేశ్వరరావు, బొల్లం భద్రయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

# దోమల నిర్మూలనకు ఆయిల్ బాల్స్

హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 3, తరంగాలు : గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మడికొండలో దోమల లార్వా నిర్మూనలకు స్ప్రేయింగ్ నిర్వహించారు. వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాజీపేట మండలంలోని 46 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్,వస్కుల శంకర్, 46వ డివిజన్ అధ్యక్షుడు, వస్కుల నాగరాజు ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ మడికొండలో ఏకశిలా హై స్కూల్, ఆవరణలో జి డబ్ల్యూ ఎం సి సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, జవాన్ మంద అనిల్ సానిటరీ సిబ్బంది, జి డబ్ల్యు ఎం సి హెల్త్ అసిస్టెంట్ శ్రవణ్, హెల్త్ సిబ్బంది సిబ్బందితో కలిసి ఏకశిలా స్కూల్ ఆవరణ తోపాటు చుట్టుపక్క ప్రాంతాల్లో , మలేరియా స్ప్రే పంపింగ్, ఆయిల్ బాల్స్ వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కురిసిన వానలతో చెరువులు, కుంటల్లో నీరు





చేరిందని, దీంతో దోమలు వృద్ధి చెందాయన్నారు. వాటి నివారణకు ఆయిల్ బాల్స్ వేయడంతో లార్వ దశలోనే దోమలు మృతి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా స్కూల్ ప్రిన్సిపాల్ బిక్షపతి, ఫిజికల్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకి దూరంగా ఉండాలి

- హెల్పింగ్ హ్యాండ్స్,రీచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్ నివారణ ర్యాలీ
- తహసీల్దార్ రవికుమార్



పాలేరు ఆర్సీ, నవంబర్ 4, తరంగాలు : యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సమాజంలో ఆదర్శవంతమైన జీవితాన్ని కొనసాగిస్తూ ఉన్నతంగా జీవించాలని తహశీల్దార్ రవి కుమార్ అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలో మంగళవారం హెల్పింగ్ హ్యాండ్స్,రీచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ పై జాతీయ జెండాలు చేతబూని విద్యార్థులతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు మత్తు పదార్థాలకు,జల్సాలకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్ ను నిర్వీర్యం చేసుకోవద్దని సూచించారు. నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని,లక్ష్య సాధన కై శ్రమించాలని తెలిపారు. ఎంపీడీవో జశ్వంత్ కుమార్ మాట్లాడుతూ యువకులు తెలిసీ తెలియని వయ-సులో దురలవాట్ల బారిన పడి విలువైన జీవితాలను కొల్పోవద్దని తెలిపారు. ప్రధానంగా మత్తుని కలిగించే గంజాయి, సిగరేట్, నార్కోటిక్ డ్రగ్స్ కి దూరంగా ఉండాలని కోరారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల కదలికలను నిశితంగా గమనించాలి సూచించారు. ఎస్సై నాగరాజు మాట్లాడుతూ యువత మత్తును కలిగించే పదార్థాల జోలికి పోవద్దని అన్నారు. మత్తు పదార్థాలను వినియోగించిన,రవాణా చేసిన పోలీస్ కేసు నమోదు కావడంతో పాటుగా చట్ట రీత్యా చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. ప్రధానంగా వివాదాలకు దూరంగా ఉండాలని,చిన్న గొడవలే పెద్దగా మారుతాయని తెలిపారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సాయి కుమార్, అధ్యాపకులు ఉదయ్, రాజేష్, రవీందర్, నరేందర్, వంశీ, నాగరాజు, వినోద్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సందీప్ పార్థివ దేహానికి నివాళులర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 04, (తరంగాలు) : సందీప్ పార్థివ దేహానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్ నివాళులర్పించారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్న సోమశేఖర్ కుమారుడు కన్న సందీప్ మృతి చెందాడు. ఈ సందర్భంగా కన్న సందీప్ పార్థివ దేహాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. వారి తో పాటు ప్రజా ప్రతినిదులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# శిరసవాడ నాగమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన పలువురు నేతలు

పాలేరు ఆర్సీ, 04 నవంబర్, (తరంగాలు) : తిరుమలాయపాలెం మండల పరిధిలోని వెదుళ్ల చెరువు గ్రామానికి చెందిన సాక్షి రిపోర్టర్ మాతృమూర్తి అయినా, సిపిఎం సాను భూతి పరురాలు శిరసవాడ నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, శిరసవాడ నాగమ్మ పార్గవదేహాన్ని సందర్శించి





పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమం లో ఎడ్ల ముత్తయ్య, వేగినాటి వెంకట్రావు, దాసరి మహేందర్, బింగి రమేష్, కొలిచలం స్వామి, దొండేటి నిర్మల్ రావు, పప్పుల ఉపేందర్, నెరుసుల వెంకటేష్, వశపొంగు వీరన్న గుండాల వెంకన్న, నాగన్న, కాంపాటి శ్రీదేవి, పులకాని వెంకట్ నరసయ్య, పుట్టల గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

# వడ్లు అరెబెట్టే మిషన్ ను ప్రారంభించిన వరంగల్ జడ్పీ సీఈఓ రాంరెడ్డి, మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

వర్ధన్నపేట, నవంబర్ 3, తరంగాలు : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని మార్కెట్ యార్డులో డ్రై మిషన్ (వడ్లు అరెబెట్టే మిషన్) ను వరంగల్ జడ్పీ సీఈఓ రాంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్, ఏ.పి.ఎం.రమణాచారి, బండి శ్రీనివాస్ గౌడ్, ఉప్పునూతుల దేవేందర్, ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు,



తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై ఏడిఏకు వినతి పత్రం

- ❖ పేరు లేని కంపెనీ విత్తనాలు కొనొద్దు
- ❖ రైతు రక్షణ సమితి హెచ్చరిక



నడికూడ నవంబర్ 04 తరంగాలు జిల్లాలో రైతులు నకిలీ విత్తనాలకు బలికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు పిలుపునిచ్చారు. పరకాల వ్యవసాయ అభివృద్ధి అధికారి (ఏడీఏ) కార్యాలయానికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల కొన్ని పేరు లేని కంపెనీలకు చెందిన దళారీలు గ్రామాలకు చేరుకుని అధిక దిగుబడులు వస్తా-యని చెబుతూ రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కంపెనీలకు ప్రభుత్వ అనుమతి, రిజిస్ట్రేషన్ లేకుండానే రైతులకు విత్తనాలు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇలాంటి విత్తనాలు వాడితే రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలు చవిచూడవలసి వస్తుంది. కాబట్టి రైతులు ప్రభుత్వ గుర్తింపు ఉన్న కంపెనీల విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలి. అవసరమైతే ముందస్తు ఒప్పందాల ద్వారా పంట సాగు చేయాలి, అని కిషన్ రావు సూచించారు. తుఫాను కారణంగా ఇప్పటికే పంటలు నష్టపోయిన రైతులు మళ్లీ మొక్కజొన్న పంట సాగు చేసేందుకు సిద్ధవ-ంవుతున్న తరుణంలో, నకిలీ విత్తనాలు అందితే పరిస్థితి మరింత దయనీయమవుతుందని ఆయన హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు పూర్తి సమాచారం అందించాలని సమితి అధికారులు ఏడీఏను కోరారు. ఈ కార్యక్రమంలో నాగూర్ల రాజీవ్, మోడే మోహన్ రావు, బాసిడి బాపూరావు, జుంక జువ్వ రవి, రైతు రక్షణ సమితి సంఘం రైతులు పాల్గొన్నారు.

# గృహప్రవేశం రోజే మూడున్నర తులాల బంగారం చోరీ

కల్వకుర్తి. నవంబర్ 4 తరంగాలు ప్రతినిధి: కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్‌లో లక్ష్మణ్ గౌడ్ అనే వ్యక్తి ఇంట్లో మంగళవారం తెల్లవారుజామున దుండగుడు చోరీకి పాల్పడ్డాడు. వంగూరు మండలం పోల్కంపల్లి కి చెందిన లక్ష్మణ్ గౌడ్, కల్వకుర్తిలో నూతనంగా ఇంటిని కొనుగోలు చేశాడు. సోమవారం గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి బంధువులందరూ కలిసి ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి కాంపౌండ్ గోడ పైనుండి దూకి లోపలికి వచ్చాడు. మెయిన్ డోర్ పక్కన ఉన్న కిటికీ తెరిచి ఉండడంతో అందులోనుండి చేయి పెట్టి డోర్ గడియ అని తీశాడు. మెయిన్ హాల్లో గృహప్రవేశం సందర్భంగా ఏర్పాటుచేసిన దేవుని బొమ్మల మెడలో ఉన్న బంగారు గొలుసును తీసుకొని బెడ్ రూమ్ లోకి వెళ్లాడు. అక్కడ నిద్రిస్తున్న మహిళ మెడలో ఉన్న మూడున్నర తులాల బంగారు. గొలుసును లాక్కొని వెళ్ళాడు. వెంటనే తేరుకుని ఆమె కేకలు వేసినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని వివరాలు సేకరించారు. దొంగ కోసం గాలిస్తున్నట్లు







సమాచారం..

# సంరక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 4, తరంగాలు : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శి రామారావు ప్రారంభించారు. ఉదయం 10గంటలకు నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సుమారు 80 మందికి బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు సంరక్ష హాస్పిటల్ వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామారావు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి రైతు మృతి..





పరకాల నవంబర్ 04 తరంగాలు : హనుమకొండ జిల్లా పరకాల మండలం పోచారం గ్రామంలో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో పాటు పిడుగులు పడడంతో పోచారం గ్రామానికి చెందిన కోస మహిపాల్ రెడ్డి (49) అనే రైతు తన వ్యవసాయ భూమి లో పనులు చేస్తుండగా ఒక్కసారిగా భారీ వర్షంతో పాటు పిడుగు పడటంతో ఒక ఎద్దుతో పాటు, రైతు మృతి చెందారు.

# రాగంపేట గ్రామ లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక

## - అధ్యక్షులుగా భూక్యా జితేందర్ నాయక్





ఖానాపురం, నవంబర్ 04, తరంగాలు : ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గ లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారంగా ఖానాపురం మండల లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,లంబాడి మండల సలహాదారులు నాయకులు జాటోత్ బాలు నాయక్,బాధవత్ బాలకిషన్,జాటోత్ సదర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో రాగంపేట గ్రామంలోని లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా భూక్యా జితేందర్ నాయక్,ఉప అధ్యక్షులు వంకుడోత్ వెంకటేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూక్య వీరేందర్ నాయక్,కో కన్వీనర్ జి కిషన్ నాయక్,గుగులోతు రమేష్ నాయక్,భూక్య రాములు నాయక్,భూక్య నరేందర్ నాయక్,భూక్య పూర్ణయ్య నాయక్,గుగులోతు బిక్షపతి నాయక్,భాను ప్రకాష్ నాయక్,భూక్య సురేందర్ నాయక్,భూక్య బిక్షపతి నాయక్, భూక్య దేవేందర్ నాయక్,వాంకుడోత్ బలరాం నాయక్,భూక్య తులస నాయక్, భూక్య దేవేందర్ నాయక్,రవీందర్ నాయక్, ధరావత్ కృష్ణ నాయక్,భూక్య గణేష్ నాయక్,వాంకుడోత్ తులసి నాయక్,జి మహేష్ నాయక్,బి సురేష్ నాయక్ తండా వాసులు పాల్గొన్నారు.

# పంట, ఆస్తి నష్టం నివేదిక త్వరగా అందజేయాలి





- **తాత్కాలిక మరమ్మతులు, శాశ్వత పనుల వివరాలు రెండు రోజుల్లో సమర్పించాలి**
- **భవిష్యత్తు లో ముంపు నివారణ నిమిత్తం జిల్లా, మండలాల సమగ్ర కార్యాచరణ ప్రణాళిక వారం రోజుల్లో సమర్పించాలి**
- **వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ ప్రతినిధి, 4 నవంబర్, తరంగాలు : వరదల వల్ల నష్టపోయిన పంట, ఆస్తి వివరాలు త్వరగా నమోదు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇటీవల జరిగిన భారీ వర్షాల వల్ల జిల్లావ్యాప్తంగా వాటిల్లిన నష్టంపై వివరాల నమోదు పురోగతి, పునరుద్ధరణ కు చేపట్టాల్సిన తాత్కాలిక, శాశ్వత పనులు, రూపొందించాల్సిన జిల్లా, మండలాల సమగ్ర ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదల వల్ల పంటలు, ఆస్తులు, మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాల వివరాలను వెంటనే నమోదు చేసి సమర్పించాలని అన్నారు.పునరుద్ధ-రణకు తాత్కాలిక, శాశ్వత మ-రమ్మతు పనుల వివరాలను రెండు రోజుల్లోపు సమర్పించాలన్నారు. అలాగే భవిష్యత్తులో ముంపు సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వానికి సమర్పించుటకు జిల్లా, మండలాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను వారం రోజుల్లోగా రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీఓ లు సుమా, ఉమారాణి, వ్యవసాయ, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్, విద్యుత్, రెవెన్యూ, మునిసిపల్, పశు సంవర్ధక, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల నష్టం వివరాలను త్వరగా నమోదు చేయండి

- **దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి**
- **ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం గ్రామాలలో భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలు, రోడ్లను పరిశీలించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**







హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 04, తరంగాలు : భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించే వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు త్వరగా నమోదు చేసి నివేదికను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, రోడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ధర్మసాగర్ దేవునూరు ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్లు, వంతెన, వరి పంటలు దెబ్బతినగా కలెక్టర్ నడుచుకుంటూ వెళ్లి అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. రోడ్ల మరమ్మతు పనుల గురించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. గ్రామంలో పంట నష్టం, రోడ్ల నష్టం పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ సుమారుగా అర కిలోమీటరు మేర నడుచుకుంటూ వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో వేసిన వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు ఎంత మేరకు నష్టం జరిగిందని వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులకు చెందిన పంట పొలాలు నీట మునిగి దెబ్బతిన్న వరి పంటను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి జరిగిన పంటల నష్టం గురించిన వివరాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్ లో దెబ్బతిన్న పంటల వివరాల నమోదు చేస్తున్న సమాచారాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలను సర్వే నంబర్లు, రైతుల వారీగా వివరాలను నమోదు చేయాలన్నారు. వరదలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారానికి నివేదిక అందించాల్సి ఉండగా వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం అంచనా వివరాలను త్వరగా అందజేయాలన్నారు. అక్కడినుండి ముప్పారం గ్రామానికి చేరుకొని గ్రామంలో దెబ్బతిన్న పంటలు, రోడ్లను పరిశీలించారు. గ్రామంలో తీవ్రమైన వరద ధాటికి రోడ్లు బాగా దెబ్బతినగా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో దెబ్బతిన్న పంటల వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. వరదలతో పశు సంపదకు జరిగిన నష్టం గురించిన వివరాలను కలెక్టర్ కు తెలియజేశ-ారు. వరద తాకిడికి సుమారు 450 క్వింటాళ్ల వరి ధాన్యం కొట్టుకుపోయిన వివరాలను తెలియజేశారు. స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడి వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు జరిగిన నష్టం గురించి తెలుసుకున్నారు. స్థానిక చెరువు నుండి వచ్చిన వరద నీటితో దెబ్బతిన్న రోడ్లను, పంట నష్టాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని , అందుకు సంబంధించిన ప్రతిపాదిత అంచనాల నివేదికను అందజేయాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ధర్మసాగర్ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రిజర్వాయర్ కు ఎంత ఇన్ ఫ్లో వస్తుందని , రిజర్వాయర్ కెపాసిటీ, అవుట్ ఫ్లో గురించి నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గత నెల 29వ తేదీన రిజర్వాయర్ లో ఉన్న నీటి సామర్థ్యం, ఇతర వివరాలను కలెక్టర్ కు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మారామ్, డిఈ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ మంగీలాల్, ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఏవో రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అకాడమిక్ విద్యతో పాటు, ఒకేషనల్ కోర్సులు, సృజనాత్మకత అవసరం

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ఆర్సీ, నవంబర్ 4, తరంగాలు : విద్యార్థులకు అకాడమిక్ విద్యుత్ తో పాటు, ఒకేషనల్ కోర్సులు, సృజనాత్మకత అవసరమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలలు ,9 ,10 తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒకేషనల్ కోర్సులలో శిక్షణ ఇవ్వడంలో భాగంగా ముందుగా వాటిపై అవగాహన కల్పించి అనంతరం సెట్విన్ ఆధ్వర్యంలో స్వల్పకాలిక వృత్తులపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని రాంనగర్ లో ఉన్న అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలలో ఒకేషనల్ ట్రైనింగ్ పై విద్యార్థినిలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మారుతున్న సాంకేతికతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులను చదువుతో పాటు, ఒకేషనల్ కోర్సులలో అభివృద్ధి పరచాల్సిన అవసరం ఉందని, అంతేకాక వారికి క్రియేటివిటీ కలిగించాల్సిన అవసరం ఉందని అన్నారు .ఇంజనీరింగ్, మెడిసిన్ లలో సైతం కొత్త టెక్నాలజీ అభివృద్ధి కావడం వల్ల అనేక మార్పులు చేసుకుంటున్నాయని ,భవిష్యత్తులో పోటీ పరీక్షలు ఎదుర్కొనేందుకు ఇవి విద్యార్థులకు బాగా ఉపయోగపడతాయని, అందువల్ల వీటిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ , కేజీబీవీ కళాశాలలు, పాఠశాలల్లో చదివే ఇంటర్, 9, 10 తరగతుల విద్యార్థులకు బ్యాచులవారిగా సెట్విన్ ద్వారా ఒకేషనల్ శిక్షణ పై వారి విద్యాసంస్థల్లోనే శిక్షణ ఇస్తామని తెలిపారు. సెట్విన్ ద్వారా ఇచ్చే కోర్సులలో వెబ్ ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిఫికేషన్, ఎడ్యుకేషనల్, టెక్నికల్ కోర్సులు ఎన్నో ఉన్నాయని తమ అభ్యర్థన మేరకు సెట్విన్ మొత్తం ఫీజులో సగం ఫీజు రాయితీగా ఇవ్వనుందని, తక్కిన 50శాతం ఫీజును కూడా కట్టలేని నిరుపేద విద్యార్థులకు జిల్లా యంత్రంగా తరఫున ఫీజు చెల్లిస్తామని తెలిపారు.సెట్విన్ ద్వారా వారంలో నాలుగు రోజులు ఓకేషనల్ కోర్సులపై శిక్షణ నిర్వహిస్తామని, కేవలం రెండు నెలల నుండి ఆరు నెలల వరకు మాత్రమే శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, పాఠశాల పూర్తయిన తర్వాత ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందువల్ల ప్రతి విద్యార్థి ఏదో ఒక వృత్తి విద్యలో శిక్షణ పొందాలని కోరారు. విద్యార్థులు వారికి ఇష్టం ఉన్న కోర్సులను ఎంపిక చేసుకుని శిక్షణ పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సెట్విన్ ద్వారా నిర్వహించే కోర్సులు, క్యారియర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. విద్యార్థులు జీవితంలో మంచి స్థానాన్ని పొందేందుకు పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధన కు కృషి చేయాలని, బాగా చదువుకోవాలని చెప్పారు. ఇటీవల కాలంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఇటీవల దేశ మహిళా క్రికెట్ జట్టు వరల్డ్ కప్ సాధించడాన్ని ఆమె గుర్తు చేయడమే కాకుండా, నిఖత్ జరీనా లాగ విద్యార్థినిలు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఏది సాధించాలన్న మానసికంగా దృఢంగా ఉండాల్సిన అవసరం ఉందని, చిన్నచిన్న వృత్తులు, ఉద్యోగం ద్వారానే భవిష్యత్తులో సమాజంలో ఉన్నత పదవులు, ఉన్నత స్థానాలు సాధించవచ్చు అని తెలిపారు. ఈ సంవత్సరం వార్షిక పరీక్షలలో మొదటి రెండు స్థానాలలో నిలిచే ఇంటర్మీడియట్ తొమ్మిది పది తరగతుల విద్యార్థులకు దేశంలో వారు కోరుకున్న చోటుకు విమాన ప్రయాణంతోపాటు రెండు రోజులు ఉచిత భోజనం వసతి సౌకర్యం కల్పిస్తామని అలాగే బాగా చదువు చెప్పిన టీచర్లకు కూడా ఈ సౌకర్యం కల్పిస్తామని అందువల్ల బాగా చదవాలని కలెక్టర్ కోరారు. ఇన్చార్జి డిఆర్ఓ







వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, డీఈఓ బిక్షపతి, తదితరులు మాట్లాడారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, సెట్విన్ ప్రతినిధి రేణుక, ప్రిన్సిపల్ కుబ్రా, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొన్న వర్ధన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు

జూబ్లీహిల్స్, నవంబర్ 4, తరంగాలు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు తో కలిసి వర్ధన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలోని జవహర్ నగర్ మరియు వెంగల్ రావు నగర్ కాలనీలలోని పలు బూతులలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వర్ధన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ... బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్య



నారాయణ, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆబ్బిడి రాజి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఎస్సి విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు రవి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్, యువజన జిల్లా నాయకులు బిర్రు రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరుపట్ల సాయికుమార్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 4, (తరంగాలు) : మండలంలోని ఓబులపూర్ గ్రామంలో మంగళవారం రోజున అనారోగ్య సమస్యలతో రామగిరి యాదయ్య మరణించడం జరిగింది.వారి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళు అర్పించివారి కుటుంబాన్ని పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సాయం చేసిన జఫర్గడ్పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, గార్లపాటి నీరజ రెడ్డిమాజీ సర్పంచ్ ఓబులాపుర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ మాజీ ఉపసర్పంచ్ లు, మాజీ వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలోని అన్ని వర్గాలకు వాసవి క్లబ్ సేవలు.

- ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు



కల్వకుర్తి నవంబర్ 4 తరంగాలు ప్రతినిధి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సామాజిక సేవలు అందిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు చెప్పారు. మంగళవారం తన నివాసంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ కల్వకుర్తి నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో వాసవి క్లబ్ ల ఆధ్వర్యం లోసేవలునిర్వహిస్తున్నామన్నారుచేసిన సేవలకు రాష్ట్రపతి అవార్డు సైతం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కు లభించింది అన్నారు.కల్వకుర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు మరింత ముందుకు తీసుకువెళ్లాలని రమేష్ బాబు కోరారు.సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షునిగా బాదం హరీష్, కార్యదర్శిగా గోవింద సంతోష్, కోశాధికారిగా మాచిపెద్ది రవి, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా బాదం సాయి లక్ష్మి, కార్యదర్శిగా గోవిందు మౌనిక, కోశాధికారిగా మాచిపెద్ది కల్పనలు 10.10 ఫాం ను ఎలెక్ట్ గవర్నర్ కల్మిచర్ల రమేష్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 లో క్లబ్ ద్వారా సేవలను పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు.క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ కోశాధికారి కల్వ హరికృష్ణ మాట్లాడుతూ గతానికి భిన్నంగా సేవలను కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శివా జగదీశ్వర్, కల్మిచర్ల గోపాల్, చిదిరి శ్రీనివాస్, జూలూరు సత్యం, సంతోష్, అశోక్, మాజీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, కల్మిచెర్లస్రవంతి, అధ్యక్షుడు బాదం రాఘవేందర్, బాదం ధనలక్ష్మి, కార్యదర్శి నీలా కోటేశ్వర్, కోశాధికారి మాచి పెద్ది రవి, కల్పన, చిగుళ్ల పల్లి శ్రీధర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# మడేలయ్య గుడి అభివృద్ధికి పరుపాటి విరాళం

**- రజక సంఘం సభ్యులకు రూ. 20వేలు అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి, నవంబర్ 4, తరంగాలు : మడేలయ్య గుడి అభివృద్ధికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి రూ. 20వేలు విరాళం అందజేసి దైవభక్తిని చాటుకున్నారు. రాయపర్తి మండలం మైలారం గ్రామంలో రజక కులస్తుల వినతి మేరకు వారి కులదైవం మడేలయ్య గుడి కి టైల్స్ వేయడానికి సహాయం కావాలని సంఘం నాయకులు కోరారు. తక్షణమే స్పందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపతి శ్రీనివాస్ రెడ్డి మడెలయ్య స్వామి గుడి నిర్మాణనానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా రూ-పాయిలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, నరేష్ నాయుడు, కోలా సంపత్, సంకినేని ఎల్లస్వామి, సురేందర్ రెడ్డి,రజక సంఘము నాయకులు గుడెల్లి వెంకటయ్య, యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

- ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి




తరంగాలు, మెదక్, నవంబర్ 04 : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని లేదంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. జిల్లా పర్యటనలో భాగంగా కౌడిపల్లి ఆశ్రమ పాఠశాలని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, తల్లి తండ్రులతో సమావేశం నిర్వహించాలన్నారు. విద్యార్థులకు మాంసాహారం చికెన్ పెట్టడం లేదని చెప్పారని, ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా నాణ్యమయిన బోజనానికి కట్టుబడి ఉందన్నారు. ప్రతి విద్యార్థికి ఆహారం తినే హక్కు రాజ్యాంగం కల్పించిందని, విద్యార్థులను నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ఫుడ్ కమిషన్ చైర్మన్ సభ్యుల వెంట డిఈఓ రాధకిషన్, బిడబ్ల్యుఓ హేమభార్గవి, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, తహసిల్దార్ శ్రీనివాస్ లు ఉన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు వివిధ రంగాల్లో రాణించాలి

**జిల్లా స్థాయి యువజనోత్సావాలు, సైన్స్ మేళా లో.. ఎంపీ రఘునందన్ రావు**



తరంగాలు, మెదక్, నవంబర్ 04 : విద్యార్థులు చదువుతో పాటు వివిధ రంగాల్లో రాణించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. మెదక్ జిల్లా మెదక్ పట్టణ కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి యువజనోత్సావాలు, సైన్స్ మేళా కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల మహీళా క్రికెట్ లో ప్రపంచ కప్ తీసుకువచ్చిన వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. 140 కోట్ల భారతీయులు గర్వపడే విధంగా క్రికెట్ లో ప్రపంచ కప్ తీసుకువచ్చిన వారిని అభినందిస్తూ వారిని స్పూర్తిగా తీసుకుని విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. అన్ని రంగాల్లో మహీళలు రాణిస్తున్నారు మీలో కూడా అదే స్ఫూర్తితో చదువు ఒకటే కాదు ఆటలు, సంగీతం, కవిత్వం, జానపద కళారూపాలు, రచనలు వ్యాసరచన లో రాణించాలని తెలిపారు. అందుకు తగినట్లుగా ప్రణాళిక, వ్యూహం తో విద్యార్థులు అభివృద్ధి లోకి రావాలని ఆకాంక్షించారు. వాట్సాప్ లు, ఫేస్ బుక్ లు మనల్ని అభివృద్ధి లోకి రాలేమని సున్నితంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి రమేష్, జిల్లా అధికారి సైన్స్ రాజిరెడ్డి, వైద్య శ్రీనివాస్, మధు, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు బి జే పీ పార్టీ అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రంజీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ను సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు




తరంగాలు, మెదక్, నవంబర్ 04 : మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండల తహసీల్దార్ మాలతిని మంగళవారం చిన్నశంకరంపేట మండల పద్మశాలి సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఆమెను శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో చిన్నశంకరం పేట మండల అధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ఎర్రగంటి కిష్టయ్య, వనం నర్సింలు, మచ్చ సిద్ధిరాములు, ఉడత శ్రీమన్నారాయణ, ముదిగొండ శివకుమార్, బైండ్ల బాలరాజు, చిప్ప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధిలో కీలక మలుపు

- పదేళ్లలో జరగని అభివృద్ధి రెండేళ్లలో చేసి చూపిస్తున్నాం
- కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం
- బిఆర్ఎస్,బీజేపీ పార్టీలు రెండు తెలంగాణ అభివృద్ధి నిరోధకులు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో వెంగళరావునగర్ డివిజన్ జవహార్ నగర్ బస్తీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మంత్రి అజారుద్దీన్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, చైర్మన్ జంగా రాఘవ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 4, తరంగాలు : నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధిలో కీలక మలుపు తిరుగుతుందని మంత్రి అజారుద్దీన్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా జవహర్ లోని పలు బూతుల పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి హాజరైన మంత్రి మెహమ్మద్ అజారుద్దీన్, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ కే ప్రజల మద్దతు ఉందని, బీజేపీని గెలిపించేందుకు తహతహలాడుతున్న బీఆర్ఎస్ గత ఎంపీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు పనిచేసిన బీఆర్ఎస్ ఓటమి తప్పదని తెలిసే.. కాంగ్రెస్ పై ఇరు పార్టీల తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ రెండు పార్టీల పట్ల జూబ్లీహిల్స్ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ నవంబర్ 11వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలను మంత్రి అజారుద్దీన్ కోరారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెట్టిందని తెలిపారు. నవీన్ గెలుపుతో ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊపు వస్తుందని ఆయన పేర్కొన్నారు. పదేళ్లలో జరగని అభివృద్ధిని కేవలం రెండేళ్లలో చేసి చూపుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోంది అని మంత్రి అజారుద్దీన్ అన్నారు.తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే శక్తులుగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రజల మద్దతుతో జూబ్లీహిల్స్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.నవంబర్ 11 తేదీన జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా ఇన్చార్జులు సరిత తిరుపతయ్య, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, హనుమకొండ జిల్లా జేబీఎం అధ్యక్షులు జన్మపు రెడ్డి రుగ్వే ద్ రెడ్డి, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆబ్బిడి రాజి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఎస్సి విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు రవి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్, యువజన జిల్లా నాయకులు బిర్రు రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరుపట్ల సాయికుమార్ ఇన్చార్జులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు









# నిర్మాతగా రీఎంట్రీ...

## - ఇబ్బంది పెట్టవద్దంటూ బండ్ల గణేశ్ పోస్టు

ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేశ్ తనను ఇబ్బంది పెట్టవద్దని సామాజిక మాధ్యమాల ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తాను ఏ సినిమానీ నిర్మించడం లేదని, ఎవరితో సినిమా చేయాలనే నిర్ణయం కూడా తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. సినిమా నిర్మిస్తున్నట్లు వార్తలు రాస్తూ తనను ఇబ్బంది పెట్టవద్దని ఆయన కోరారు. తనకు అందరి మద్దతు, ప్రేమ ఉండాలని ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన పలు సినిమా వేడుకలకు బండ్ల గణేశ్ హాజరుకావడంతో, ఆయన నిర్మాతగా రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందనే ప్రచారం జరిగింది. మెగాస్టార్ చిరంజీవితో సినిమా నిర్మించేందుకు ఆయన ఆసక్తిగా ఉన్నారనే వార్తలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో, తన రీఎంట్రీపై జరుగుతున్న ప్రచారంపై బండ్ల గణేశ్ సామాజిక మాధ్యమాల ద్వారా స్పందించారు.





# జాతీయ అవార్డులపై ప్రకాశ్ రాజ్ సంచలన వ్యాఖ్యలు

సినీ నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రక్రియపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ అవార్డులు రాజీ పడుతున్నాయని, కొందరికి మాత్రమే దక్కుతున్నాయని ఆయన ఆరోపించారు. ఇటీవల కేరళ రాష్ట్ర ఫిల్మ్ అవార్డుల జ్యూరీ ఛైర్మన్‌గా వ్యవహరించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేరళ అవార్డుల జ్యూరీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని ప్రకాశ్ రాజ్ తెలిపారు. "వారు నన్ను పిలిచినప్పుడు, ఈ ప్రక్రియలో తాము జోక్యం చేసుకోబోమని, అనుభవజ్ఞుడైన బయటి వ్యక్తిగా పూర్తి నిర్ణయాధికారం మీకే ఉంటుందని స్పష్టంగా చెప్పారు. కానీ జాతీయ అవార్డుల విషయంలో అలా జరగడం లేదు. అది మనం కళ్లారా చూస్తూనే ఉన్నాం" అని ఆయన అన్నారు. ప్రస్తుత జాతీయ అవార్డుల విధానాన్ని విమర్శిస్తూ, "కొందరికే అవార్డులు వెళ్తున్నాయి. 'మంజుమ్మెల్ బాయ్స్', 'భ్రమయుగం' వంటి గొప్ప చిత్రాలకు పురస్కారాలు దక్కడం లేదు. ఇలాంటి జ్యూరీ, ఇలాంటి ప్రభుత్వ విధానాలు ఉన్నప్పుడు.. మమ్ముట్టిలాంటి గొప్ప నటుడికి అలాంటి అవార్డులు అవసరం లేదు" అని ప్రకాశ్ రాజ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పరిశ్రమకు ఒక విజ్ఞప్తి చేశారు. దర్శకులు, రచయితలు కేవలం పెద్దలు, యువతను మాత్రమే కాకుండా పిల్లలను కూడా సమాజంలో భాగంగా గుర్తించాలని సూచించారు. పిల్లల కోసం మరిన్ని మంచి చిత్రాలు తీయడం గురించి ఆలోచించాలని కోరారు.

# తాళి వివాదం

## - భర్త రాహుల్‌కు మద్దతుగా చిన్మయి ఘాటు స్పందన

- మంగళసూత్రంపై దర్శకుడు రాహుల్ రవీంద్రన్ చేసిన వ్యాఖ్యలు
- తాళి ధరించాలనే సంప్రదాయాన్ని తాను సమర్థించనన్న రాహుల్
- ఆయన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో మొదలైన విమర్శలు
- భర్తను విమర్శించిన నెటిజన్‌కు గాయని చిన్మయి కౌంటర్
- తాళి లైంగిక దాడులను ఆపలేదంటూ చిన్మయి ఘాటు స్పందన




నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తన భార్య, ప్రముఖ గాయని చిన్మయి శ్రీపాద మంగళసూత్రం ధరించకపోవడంపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. ఈ విమర్శలపై తాజాగా చిన్మయి ఘాటుగా స్పందించారు. భర్తకు మద్దతుగా నిలుస్తూ, సంప్రదాయాలను ప్రశ్నించిన వారికి గట్టి సమాధానం ఇచ్చారు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా నవంబర్ 7న విడుదలకు సిద్ధవ-ువుతోంది. ఈ సందర్భంగా ప్రమోషన్లలో పాల్గొన్న ఆయన, పెళ్లి తర్వాత మహిళలు తప్పనిసరిగా తాళి ధరించాలనే సంప్రదాయాన్ని తాను సమర్థించనని స్పష్టం చేశారు. తన భార్య చిన్మయిని ఎప్పుడూ మంగళసూత్రం వేసుకోమని బలవంతం చేయలేదని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, కొందరు రాహుల్‌ను సమర్థిస్తే, మరికొందరు తీవ్రంగా విమర్శించారు. ఓ నెటిజన్ అయితే, ఈ వ్యాఖ్యల వల్ల రాహుల్‌పై గౌరవం పోయిందంటూ పోస్ట్ పెట్టారు. ఈ నేపథ్యంలో, తన భర్తపై వస్తున్న విమర్శలపై చిన్మయి ఎక్స్ ద్వారా స్పందించారు. "మంగళసూత్రం మహిళలపై లైంగిక దాడులను, వేధింపులను ఆపలేదు. పుట్టుక నుంచి మరణించే వరకు ఈ సమాజంలో మహిళలకు ఏ దశలోనూ భద్రత లేదు. చాలాచోట్ల మృతదేహాలపై కూడా అత్యాచారాలు జరుగుతున్నాయి. అప్పుడే పుట్టిన పసికందులపై దారుణాలు ఆగడం లేదు కదా?" అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చిన్మయి చేసిన ఈ వ్యాఖ్యలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతూ, సంప్రదాయాలు, వ్యక్తిగత స్వేచ్ఛ అనే అంశంపై కొత్త చర్చకు తెరలేపాయి.

# ఇస్రో 'బాహుబలి' రాకెట్‌పై రాజమౌళి హర్షం..

## - ఇది తమకు దక్కిన గౌరవమంటూ పోస్ట్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రయోగించిన అత్యంత బరువైన రాకెట్‌కు 'బాహుబలి' అని పేరు పెట్టడంపై ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి హర్షం వ్యక్తం చేశారు. ఇది తమ చిత్ర బృందానికి దక్కిన గొప్ప గౌరవంగా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల ఇస్రో తన ప్రతిష్ఠాత్మక 'ఎల్‌వీఎం3-ఎం5' వాహకనౌక ద్వారా భారీ కమ్యూనికేషన్ ఉపగ్రహం సీఎంఎస్-03ను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిన విషయం విదితమే. అధిక బరువు, శక్తి సామర్థ్యాల కారణంగా ఇస్రో వర్గాలు ఈ రాకెట్‌ను ముద్దుగా 'బాహుబలి' అని పిలుస్తున్నాయి. ఈ విషయంపై రాజమౌళి స్పందిస్తూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "అంతరిక్ష పరిశోధనలో మన సాంకేతిక సత్తాను ప్రదర్శించిన ఈ క్షణాలు భారత దేశానికి ఎంతో గర్వకారణం. దాని బరువు, బలం కారణంగా ఈ రాకెట్‌కు 'బాహుబలి' అని ప్రేమగా పేరు పెట్టడం నిజంగా మనందరికీ లభించిన గౌరవం. మా బాహుబలి చిత్ర బృందమంతా ఎంతో సంతోషించింది" అని రాజమౌళి తన ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన ప్రకటన ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com